- 'బాబ్రీని కూల్చినట్టే.. భత్కల్‌ను కూల్చుతాం'
- విదేశీ విద్యార్థుల రాకపై కెనడా ఆంక్షలు!
- క్యాన్సర్ చికిత్సతో పెద్ద పేగులో మంట!
- మనిషికి సోకే కొత్త గబ్బిలం వైరస్ గుర్తింపు!
- డిస్టెన్స్‌లోనూ 4 ఏండ్ల డిగ్రీ కోర్సులు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

మకర సంక్రాంతి

NAMASTE TELANGANA

జైస్వాల్, దూబే
దూకుడు
అర్ధసెంచరీలతో విజృంభణ
అఫ్గాన్‌పై భారత్ విజయం
సిరీస్‌లో 2-0తో ముందంజ > 12

సోమవారం MONDAY 15.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 221 ‖ వెల (Price) రూ.6.50 | సంక్రాంతి

సోమవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-00. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: పంచమి రాత్రి 2-17 వరకు. నక్షత్రం: శతభిషం ఉదయం 8-07 వరకు, తదుపరి పూర్వాభాద్ర మర్నాడు ఉదయం 6-11 వరకు. వర్జ్యం: పగలు 2-00 నుంచి పగలు 3-27 వరకు. రాహుకాలం: ఉదయం 8-14 నుంచి ఉదయం 9-37 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-47 నుంచి పగలు 1-32 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-01 నుంచి పగలు 3-46 వరకు. అమృతకాలం: రాత్రి 10-49 నుంచి రాత్రి 12-17 వరకు. ఉత్తరాయణం ప్రారంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.
- ఎడిటర్

సెలవు
సంక్రాంతి పర్వదినం సందర్భంగా సోమవారం (15-1-2024) మా కార్యాలయానికి సెలవు. కావున మంగళవారం (16-1-2024) సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.
దీవకొండ దామోదర్‌రావు, సీఎండీ, నమస్తే తెలంగాణ

భోగ భాగ్యాల భోగితో సంక్రాంతి సంబురాలు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. పండుగ శోభతో లోగిళ్లు కళకళలాడాయి. భోగి పర్వదినాన ఊరూవాడ తెల్లవారుజామునే సందడి నెలకొన్నది. ఏడాదంతా సుఖశాంతులతో ఉండాలని భోగి మంటలు వేశారు. హైదరాబాద్ శిల్పారామంలో గంగిరెద్దుతో హరిదాసులు సందడి చేశారు.

హిందూ మతానికి శంకరాచార్యులు చేసిన
సేవ ఏముంది?
ప్రధాని మోదీని, బీజేపీని రాజకీయ దృష్టితో చూస్తున్నారు
బీజేపీ కేంద్ర మంత్రి నారాయణ్ రాణె తీవ్ర వ్యాఖ్యలు
రాణేను పదవి నుంచి తొలగించాలని విపక్షాల డిమాండ్

'నలుగురు శంకరాచార్యులు హిందూ మతానికి ఏం సేవ చేశారు? వాళ్లు దేవాలయాన్ని బీవించాలా లేక విమర్శించాలా? ప్రధాని మోదీ, బీజేపీని రాజకీయ దృష్టితోనే చూస్తున్నారు. అయితే ఈ కార్యక్రమం పూర్తిగా మతానికి సంబంధించినది. ఇది మన ధర్మం. రాముడు మన దేవుడు. జరుగుతున్నదంతా ఆయన కోసమే' అని కేంద్ర మంత్రి నారాయణ్ శనివారం వ్యాఖ్యానించారు. రాణె వ్యాఖ్యలపై ఆదివారం విపక్షాలు భగ్గుమన్నాయి. ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశాయి. > 7

దేవుడి పేరుతో ద్వేష రాజకీయం
రామాలయం ఎన్నికల స్టంట్ > 5
జగద్గురువులు చెప్పినా బీజేపీ వినడం లేదు
ప్రభుత్వాన్ని కూల్చే దమ్ము లేదు: పొన్నం

ఎన్నికల తర్వాత సర్కార్ పతనం
బీఆర్ఎస్‌కు టచ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు > 5
బీజేపీ, కాంగ్రెస్ కలిసి పనిచేస్తే అధిక నిధులు
బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలు

ఎంసెట్ పేరు మార్పు!
మెడికల్ లేకపోవడంతో 'ఎం' పదం తొలగింపు
పరిశీలనలో రెండు పేర్లు.. ఆమోదమే తరువాయి
మే 10 నుంచే ఎంసెట్.. > 8
త్వరలో షెడ్యూల్ జారీ

వర్క్ ఫ్రమ్ కార్
ఐటీ ఉద్యోగులకు ఇప్పుడు ఇదే పని విధానం
కొత్త పని పద్ధతిని ప్రవేశపెడుతున్న మైక్రోసాఫ్ట్
టీమ్స్ యాప్ నుంచి పనిచేసేలా కార్యాచరణ > 8

పులిసిన పుడ్‌లో పోషకాలు
ఎంత పులిస్తే అంత మంచిది
మిల్లెట్లపై అధ్యయనంలో వెల్లడి
వెల్లడించిన ఎన్ఐఎన్ > 6

చైనా మాంజాకు జవాన్ బలి
బైక్‌పై వస్తుండగా మాంజా తగిలి కోటేశ్వర్‌రెడ్డి మృతి > 6

రాష్ట్రంలో ఓటర్లు 3.28 కోట్లు
ముసాయిదా జాబితా రిలీజ్
ఈ నెల 20, 21వ తేదీల్లో > 5
బూత్‌స్థాయిలో అభ్యంతరాలు
ఫిబ్రవరి 8న తుది జాబితా

హైదరాబాద్‌లో కరెంటు కోతలు
2 గంటలు కోతలుండే అవకాశం

స్వయంగా వెల్లడించిన టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ
కొద్దిసేపటికే ట్వీట్ డిలీట్ చేసి మరో ట్వీట్
సోషల్ మీడియాలో షేర్ చేసిన నెటిజన్లు
కాంగ్రెస్ రాకతోనే కోతలని సెటైర్ల వర్షం

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 14(నమస్తే తెలంగాణ): చలికాలంలోనే రాష్ట్రంలో కరెంటు కోతలకు ముహూర్తం ఖరారైపోయింది. రోజూ రెండుగంటలు కరెంటు కోతలు ఉండవచ్చని టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ ఆదివారం స్వయంగా వెల్లడించారు. జీహెచ్ఎంసీ పరిధిలో కరెంటు తరుచూ పోతున్నదని నెటిజన్లు సోషల్‌మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన కరెంటు కోతలపై చూచాయగా వెల్లడించారు. 'జీహెచ్ఎంసీలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయానికి చింతిస్తున్నాం. వచ్చే వేసవి, రబీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని వార్షిక నిర్వహణ పనులు జరుగుతున్నాయన్న విషయం అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. అధిక డిమాండ్ దృష్ట్యా (రోజూ) రెండు గంటలపాటు కరెంటు కోతలు అవసరం పడవచ్చు' అని తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికే ఈ ట్వీట్‌ను డిలీట్ చేసి మరో ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకంటే జీహెచ్ఎంసీలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం అధికంగా > 2వ పేజీలో

జీహెచ్ఎంసీలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయానికి చింతిస్తున్నాం. వచ్చే వేసవి, రబీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని వార్షిక నిర్వహణ పనులు జరుగుతున్నాయన్న విషయం అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. అధిక డిమాండ్ దృష్ట్యా (రోజూ) రెండు గంటలపాటు కరెంటు కోతలు అవసరం పడవచ్చు.

మెయింటనెన్స్ అనేది నిరంతర ప్రక్రియ. ఇది ప్రతి రెండో శనివారం జరుగుతుంది. మొత్తం విద్యుత్తు సరఫరాపై ఇది ప్రభావం చూపదు.

మల్లేశ్‌యాదవ్ సతీమణికి రూ.5లక్షల చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మావాళ్ల జోలికొస్తే సహించం
రాజకీయ హింసను చూస్తూ ఊరుకోబోం
మల్లేశ్‌యాదవ్ హత్యపై విచారణ జరిపించాలి
హత్యను భూవివాదంగా చిత్రీకరించే యత్నం
గంట్రావుపల్లిలో హత్యకు గురైన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి కేటీఆర్ పరామర్శ
పార్టీ తరపున 5 లక్షల చెక్కు అందజేసి భరోసా కల్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

కొల్లాపూర్/పెద్దకొత్తపల్లి, జనవరి 14: తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని, రాష్ట్రంలో ఎక్కడ బీఆర్ఎస్ కార్యకర్తలపై ఈగ వాలినా పార్టీ యంత్రాంగం మొత్తం కదిలివస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఎన్నడూ హింసా సంస్కృతిని ప్రోత్సహించలేదని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో గత నెల 29న రాజకీయ కక్షలతో బీఆర్ఎస్ కార్యకర్త మల్లేశ్‌యాదవ్‌ను హత్య > 2వ పేజీలో

కర్ణాటకలోనే కరువు.. తెలంగాణకేం ఆదరువు?
ఆల్మట్టిలో ఉన్నది 56 టీఎంసీలే

- నారాయణపూర్‌లోనూ అంతంత మాత్రమే నీళ్లు
- 10 టీఎంసీలు వదిలినా దిగువకు చుక్కరాదు
- మధ్యలోనే దాదాపు ఐదు భారీ ఆనకట్టలు
- అందులోనే నీళ్లు ఎక్కువగా నిలిచే అవకాశం
- కర్ణాటక పర్యటనకు తెలంగాణ సర్కారు యత్నాలు
- ప్రభుత్వ తీరుతో విస్తుపోతున్న రాష్ట్ర ఇంజినీర్లు

> 2

రాహుల్ బస్సు తెలంగాణదే!
- భారత్ జోడో యాత్రకు రాష్ట్రం నుంచి ప్రత్యేక బస్సు
- ఏఐసీసీ పేరుతో (TS09GF8055) రిజిస్ట్రేషన్
- తండ్రిపేరు స్థానంలో సుదగోని లక్ష్మీనారాయణగౌడ్
- ఏఐసీసీ వ్యయాన్ని మోసేది తెలంగాణ కాంగ్రెస్సే!

> 5

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి
ఉచిత బస్సు స్కీంతో గిరాకీలేక దిగులు
ప్రభుత్వమే బాధ్యత వహించాలి: ఆటో డ్రైవర్స్ యూనియన్ డిమాండ్

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 14 : బతుకుదెరువు పోతుందన్న దిగులుతో ఓ ఆటో డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని మీదికొండ గ్రామంలో చోటుచేసుకున్నది. మీదికొండ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ వేముల సత్యనారాయణ (55) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఈయనకు ఎలాంటి ఆస్తులు లేవని, పిల్లల పెండ్లిళ్లు కూడా చేయలేదని, అతని మృతితో కుటుంబం రోడ్డున పడిందని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు > 8వ పేజీలో

మా వాటా ఇచ్చేయండి
'గొర్రెల పంపిణీ' డీడీల వాపస్ కోసం పశుసంవర్ధక శాఖ ఆఫీసుకు గొల్ల, కుర్మల క్యూ > 6
పథకం అమలుపై ప్రభుత్వం నుంచి రాని స్పష్టత
సంక్రాంతి తర్వాత డబ్బుల వాపస్‌కు ఏర్పాట్లు?